


"వింధ్యవాసిని"

జన సందోహానికి, నగరపు హడావిడికీ దూరంగా వుందా ఆశ్రమం. చల్లగాపారే చిన్న సెలయేటి ఒడ్డున ముప్పయిసంవత్సరాల క్రితం వెలిసిందొక పర్ణశాల. ఆ సెలయేరు ఎండిపోయింది. ఆ పర్ణశాల స్థానే వెలసిన శుభ్రంగా వెల్లవేసిన గోడలు, వాటిమీద పెంకులతో, దూరానికి బొమ్మరిళ్ల సమూహంలా తోస్తుందా ఆశ్రమం.

అక్కడ పెరిగిన కొబ్బరిచెట్లు కూడా ఆశ్రమవాసుల్లాగే వినయంగా తలలు వాల్చి వుంటాయి. అక్కడి వేప, రావి వృక్షాలు ఎప్పుడూ స్వామీజీ చిరునవ్వులాంటి చల్లని గాలుల్ని వీస్తుంటాయి. అక్కడ శాశ్వత నివాసం చేసే ప్రతి మనిషీ యజమానే. ప్రతీ వ్యక్తీ సేవకుడే. అది స్వామీజీ అలవరచిన క్రమ శిక్షణ.

సాయంత్రం ఆరు గంటలు దాటి వుంటుంది. చిన్న వెదురు బద్దలు పేర్చి తయారుచేసిన ఆశ్రమం ఆవరణ గేటు ముందర ఆగిందొక ఆటో. అందులోంచి దిగిన వ్యక్తికి నలభయి అయిదేళ్లకి పైనే వయసుంటుంది. అతని చేతిలోవున్న బ్యాగుకి ఒక వయిపున ఉన్న లేబిల్ మీద, సి రాజేంద

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గేరియన్ పబ్లిసిటీ కంపెనీ అని టైప్ చేయబడి వుంది.

ఎడమ చేతిలో బాగ్ పెట్టుకుని, గేటు దాటి ఆవరణలో అడుగుపెట్టాడు రాజేంద్ర. మూడు రోజులుగా లంఖణాలు చేసినవాడిలా కనిపిస్తున్నాడు ముఖం చూస్తే. కళ్ళు నిద్ర లేమివల్ల కాబోలు, ఎర్రబారి వున్నాయి. కొద్దిగా చెరిగిన జుట్టుని, జేబులో దువ్వెన తీసి దువ్వుకునేందుకు కూడా ఓపికలేనివాడిలా నీరసంగా అడుగులు వేస్తున్న అతనికి, ఆవరణలో అడుగు పెట్టగానే, గుండెల్లో ఉదయం నుంచీ మండుతున్న గుండెలమీద చల్లని నీళ్ళు చిలకరించినట్లుగా అనిపిస్తోంది. దృష్టి సారించి తన చుట్టూ, పరిసరాలని పరికించాడు.

అక్కడక్కడా చెట్ల కింద సిమెంటు చప్టాలమీద జనం గుంపులుగా కూర్చొని వున్నారు అయినా మొత్తంమీద అంతటా నిశ్శబ్దంగా వుంది.

ఏటు దారితీయాలో తెలియని వాడిలా ఒక క్షణం నిల్చుండిపోయాడు రాజేంద్ర. అతని పరిస్థితి గమనించినట్లుగా అతని వైపు వచ్చాడొక వ్యక్తి. శుభ్రమయిన తెల్లని దుస్తుల్లో ఉన్న అతను "ఎవరు కావాలి?" అని పలుకరించాడు రాజేంద్రని.

ఎందుకో కొద్దిగా తడబడుతున్నాడు రాజేంద్ర. "నేను... స్వామీజీని చూడాలి."

"తప్పకుండా చూడవచ్చు. అల్లదిగో అక్కడ కనిపిస్తున్నదే ప్రార్థనా మందిరం. ఒక గంట తర్వాత అక్కడికి రండి" అని చెప్పి వెళ్ళిపోయాడు

జనం ఎవరూ లేని చోటు చూసుకుని కూర్చోబోయాడు రాజేంద్ర. ఎదురుగా మంచి నీళ్ళ కొళాయి కన్పించింది. దాహం వేసింది. మధ్యాహ్నం భోజనం కూడా చేయలేదేమో, గొంతు అంతా తడి ఆరిపోయినట్టుగా ఉంది.

బ్యాగుని కింద ఉంచి, రెండు దోసిళ్ళ పట్టి దాహం తీరేదాకా నీళ్ళు తాగేడు. చిన్నప్పుడు స్కూలు ఆవరణలో కొళాయి దగ్గర చొక్కా తడుపుకుంటూ, దోసిళ్ళతో నీళ్ళు తాగిన రోజులు గుర్తొచ్చాయి. చిత్రంగా అలసట అంతా చేత్తో తీసేసినట్లుగా అయింది. చెట్టు బోదెకి వీపు ఆనించి విశ్రాంతిగా కూర్చున్నాడు.

"ఎంత ప్రశాంతంగా వుంది? ఎప్పుడూ ఇక్కడే వుండిపోతే బాగుంటుంది" అనిపించింది అతనికి.

"రావటమయితే వచ్చాను గానీ, స్వామీజీకి ఏమని చెప్పాలి? ఎలా వివరించాలి?" అన్న సందేహం బయలుదేరింది మనసులో. కళ్ళు మూసుకుంటే వారం రోజులనుంచీ జరుగుతున్న ఒక్కొక్క సంఘటనా కళ్ళకు కట్టినట్లుగా గుర్తొస్తున్నాయి.

వారం రోజుల క్రిందట తెలిసిందా విషయం... అదే తనకి అన్యాయం జరగబోతోందనీ... అదీ తను ఇన్నాళ్ళూ... ఇన్నేళ్ళూ పడిన శ్రమకి, చూపించిన విశ్వాసానికీ ప్రతిఫలంగా. ఆఫీసులో సీనియర్ ఆర్టిస్ట్, కాపీరైటర్‌తో రహస్యంగా చెపుతున్నా తన చెవుల్లో పడనే పడింది.

ఇన్నాళ్ళుగా మేనేజర్ అవుతానని ఎంతో ఆశపెట్టుకున్న తనని కాదని, తన తలమీదికి మరో కొత్తవాణ్ణి, అదీ తనకన్నా వయసులో అనుభవంలో కూడా చిన్నవాణ్ణి తెచ్చి మేనేజరుగా నియమిస్తారట.

మేనేజింగ్ డైరెక్టర్‌కి దూరపు చుట్టం, సీనియర్ ఆర్టిస్ట్ యూసఫ్‌ఖాన్ చెబుతున్నది అబద్ధం అనుకునేందుకు ఆస్కారం లేదు.

ఆవేళంతా పిచ్చెక్కినట్లు అయింది. ఏ పనీ చేయాలనిపించలేదు. నేరుగా వెళ్ళి ఎం. డి. అలీగార్నే అడిగేద్దామా అనిపించింది ఒక క్షణంలో.

పదిహేను సంవత్సరాల క్రితం ఈ కంపెనీ ప్రారంభించిన రోజుల్లో ఇక్కడ చేరాడు రాజేంద్ర. తల్లిదండ్రులిద్దర్నీ చిన్నతనంలోనే పోగొట్టుకొని, అనాధగానే, అతి కష్టంతో పైకి వచ్చిన అతను, తనకుద్యోగం ఇచ్చిన మహమ్మద్ అలీ గార్ని స్వంత తండ్రిలా అభిమానించి, గౌరవించాడు.

ఆయన చెప్పిన ఏ పని అయినా, తన ఉద్యోగ పరిధిలో ఉన్నదీ లేనిదీ అయినా చూసుకోకుండా చేసాడు. అదంతా తనకి ఆయన మీదున్న గౌరవం వల్లేగానీ, ఆయన తనకి ప్రతిఫలంగా మరేదో ఇవ్వాలని అనుకో లేదు ఎప్పుడూ.

అలాంటిదిప్పుడు, ఇన్నేళ్ల తర్వాత, తన నిజాయితీ గుర్తించి, ఏడాదిగా ఖాళీగా ఉన్న మేనేజర్ పదవి తనకే ఇస్తారని ఆశించాడు. అదయినా తన అనుభవానికీ, అర్హతకీ ఆశించకూడని పదవి యేమీ కాదు.

ఈ కంపెనీలో తన ఇన్నేళ్ళ సర్వీస్‌లో అనుదినం, అనుక్షణం కంపెనీ అభివృద్ధి కోసమే పాటుపడ్డాడు. డ్యూటీకి కాలపరిమితి అన్నది ఉంచుకోకుండా, తనలో పనిచేసే శక్తి, ఓర్పు ఉన్నంతవరకూ పనిచేశాడు. ఆఫీస్‌లో, ఇంట్లో కూడా, ఇక్కడి సమస్యలు, వాటికి అత్యవసరంగా తీసుకోవలసిన చర్యల గురించే, ఆలోచించి సతమత మయ్యాడు.

నిద్రలో, మెలకువలో తన బుర్ర నిండుగా ఉండేది ఆఫీస్ వ్యవహారాలే. తను వేరు, కంపెనీ వేరు అని ఎప్పుడూ అనుకోలేదు ఈ బంధాన్ని ఇంత గట్టిగా ఏర్పరచుకోవటమే తను చేసిన పొరపాటేమో! అని ఇప్పుడు అనిపిస్తోంది. తనమీద తనకే అసహ్యంగా ఉంది. తనవంటి వెర్రివాడు ఈ ప్రపంచంలో బ్రతకటమే దండుగ అనిపిస్తోంది.

కంపెనీ ప్రారంభంనుండీ ఇప్పటిదాకా ఎటువంటి సమస్యలనీ, ఒడిదుడుకులనీ ఎదుర్కొన్నదీ తను స్వయంగా చూశాడు. ముఖ్యమయిన ప్రతీ సంఘటనలో తన పాత్ర ఉంది.

ఏటా మంచి లాభాలను తెచ్చిపెట్టే, పెద్ద పెద్ద కంపెనీలనీ, కన్సర్నునీ క్రాంటా

## డాక్టర్లకు సలహా

వర్ధమాన దేశాలలో డాక్టర్ల కొరత ఎంతైనావుంది. పైగా ఆ దేశాల డాక్టర్లు అభివృద్ధిచెందిన దేశాలలో నివసించడం యీ కొరతను ఎక్కువ చేస్తున్నది. పశ్చిమజర్మనీలో వర్ధమాన దేశాలకు చెందిన డాక్టర్లు సుమారు నాలుగువేలమంది వున్నారు. వీరందరూ తమ స్వదేశాలకు తిరిగివెళ్ళి దేశప్రజల అభివృద్ధికి కృషిచేయడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తగిన సలహాలను, సహాయాన్ని చేయాలని ఆలోచిస్తున్నది. ఈ డాక్టర్లకు ఎక్కువమందికి తమ స్వదేశాలలోని వైద్యసమస్యలను గురించి తెలీదు. పైగా పశ్చిమ జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశంలో ఆధునిక పరికరాలతో పనిచేయడంఅలవాటైంది. అందువలన వీరు స్వదేశాలలో పనిచేయడానికి అవసరమైన "ప్రాథమిక విజ్ఞానాన్ని" అందచేయాలని ఆలోచిస్తున్నారు.

క్కులు సంపాదించటంకోసం, కాళ్ళకు బలపాలు కట్టుకుని తిరిగినవాడు తనే. కొన్ని ముఖ్యమయిన అర్డర్లు, అతి త్వరగా ముగించవలసిన అవసరం ఏర్పడినప్పుడు, అర్ధరాత్రి, అపరాత్రి అనుకోకుండా పనిచేసిందీ, పలు గురితో చేయించిందీ తనే. ఇన్ని చేసిన తనకు చివరికేం మిగిలింది ?

ఉదయం కొత్త మేనేజర్ రమేష్ చౌదరి ఉద్యోగంలో చేరాడు. అప్పటినుంచీ ఆఫీస్‌లో ముళ్ళమీద కూర్చున్నట్లుగా ఉంది రాజేంద్రకి. ఏ పనీ చేయాలనిపించలేదు. ఎవరితో మాట్లాడాలనీలేదు. ఎవరిని పలకరించబోయినా, తన ముఖం చూసి జాలిపడుతున్నట్లుగా కనిపించారు. ఆ సానుభూతి భరించటం మరీ కష్టం అయిపోయింది. అందుకే చాలా సేపు స్టెనోగ్రాఫర్‌ని గూడా రానివ్వకుండా తలుపులు బిడాయించుకుని తన గదిలోపలే ఉండిపోయాడు.

పుండుమీద కారం జల్లినట్లుగా, అలీగారి ఫోన్‌కాల్ వచ్చింది. "కొత్త మేనేజర్‌కి, అన్నీ దగ్గరుండి చూపించు రోజా" అని ఆదేశం ఇచ్చారు. తల నొప్పితో పగిలిపోయేలా ఉంది. అయినా, అలీగారి ఆదేశాన్ని అధిగమించటం అన్నది అలవాటులేని పని. తలనొప్పి బిళ్ళ ఒకటి మింగి, ఒక కప్పు కాఫీ తెప్పించుకుని త్రాగి, మేనేజర్‌గార్ని దర్శించుకున్నాడు.

మేనేజర్ రమేష్ చౌదరికి వయసు ముప్పయి ఏళ్ళకన్నా ఉండవు ఎం. కాం. తర్వాత బిజినెస్ మానేజ్‌మెంట్, పర్సనల్ మానేజ్‌మెంటు వగయిరా డిగ్రీలేవో తీసుకున్నాడట. ఇవన్నీ చూసే ఆకర్షించబడి



ఉంటారు 'అలీ'గారు


ఈ పరిస్థితిలో తను ఏం చేయాలి అన్నదే అర్థం కాకుండా ఉంది రాజేంద్రకి. ఈ అవమానాన్ని భరించి ఇక్కడే కాలం గడపాలా? కుక్కిన పేనులా పడి ఉండాలా ? లేక ఇక్కడ ఉద్యోగం వదిలేసి మరోచోట వెతుక్కోవాలా?

ఏమిటో ఆ ఊహే విచిత్రంగా తోస్తోంది. గ్లోరియన్ కంపెనీ వదిలి మరోచోట ఉద్యోగం వెతుక్కుంటూ వెళ్ళవలసి వస్తుందని తను కలలో కూడా ఊహించి ఉండలేదు. మూడు రోజులనుండీ ఈ అయోమయంలో పడి కొట్టుకొంటున్నాడు. ఎంతగా గుచ్చి అడిగినా, ఇంట్లో భార్యకు కూడా జరిగిన విషయం చెప్పలేదు.

ఆలోచనలు తనకు తెలీకుండానే, అసలు ఏమన్యనిదాటి ముందుకు వెళ్ళిపోతున్నవి. అసలెందుకిలా జరిగింది? నిజాయితీగా, కష్టపడి పని చేసేవాడి కెప్పుడూ ఇలాంటి గతేనా పట్టేది? ఈ లోకం తీరు ఎందుకిలా ఉంది ?

"అయినా అందరికీ, అంతటా ఇలాగే ఎందుకు జరుగుతుంది? నా ఖర్మ అది నా తలరాత ఇలా ఉంది అంతే' అనుకున్నాడు రాజేంద్ర.

తన బతుకు చిన్నతనంనుంచీ ఇంతే? ఇంట్లో చాకిరీ అంతా చేసి, కష్టపడి చదివి స్కూల్లో మంచి మార్కులు తెచ్చుకునే తనంటే చిన్నాన్నకీ, పిన్నమ్మకీ గిట్టేదికాదు. వాళ్ళ కొడుకు, తనకి అన్నయ్య, తనకన్నా




రెండేళ్ళ పెద్దవాడు, ఒకో క్లాసు రెండేసి సంవత్సరాలు చదివినా, రోజూ స్కూలు ఎగవేసి, దార్లో గోలీలు ఆడుతూ ఉండిపోయినా వాడంటే ప్రేమా, ప్రీతి.

కాలేజీ రోజుల్లో ఫస్ట్‌మార్కులు రావాలని తను చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థం అయేవి. తను ఎంత బాగా పరీక్షలు వ్రాసినా స్వయం శక్తితో, అత్తెసరు మార్కులకి మించి తెచ్చుకోలేని తన క్లాసుమేట్సు ఎందరో తనని మించిపోయేవారు. కారణం వాళ్ళ వెనుక ఉన్నడబ్బు, పరపతులేనని అందరికీ తెలిసిందే.

చదువుకునే రోజులనించీ, తనతో ఎంతో స్నేహంగా ఉండే సరోజ, పెళ్ళిమాట వచ్చేసరికి, తను ఆమెకి తగడని నిర్మొహమాటంగా చెప్పేసింది. ఆమే తన జీవితానికి వెలుగు కావాలని మనసా వాచా కోరుకున్న తనని కాదని మరో ఆస్తి. అంతస్తు ఉన్నవాణ్ణి చేసుకుని వెళ్ళిపోయింది దాంతో అసలు తనలో వివాహేచ్ఛ నశించిపోయింది.

మళ్ళీ ఇద్దరు బిడ్డల తండ్రి అవాలిసిన వయసులో మిత్రుల బలవంతంతో కస్తూరిని పెళ్ళి చేసుకున్నాడు.

ఉద్యోగ ప్రయత్నాలో అయితే మాత్రం, తనకు తగిలిన ఎదురు దెబ్బలు ఎన్నో? దరఖాస్తులు పంపుకున్న ఉద్యోగాలకీ, ఇంటర్వ్యూలకి తిరిగిన ఆఫీసులకీ లెక్కేలేదు తనలాంటి దౌర్భాగ్యుడికి ఇక ఎక్కడా ఏ ఉద్యోగం దొరకదని నిరుత్సాహపడిపోయిన రోజులో చిట్టచివరికి 'గ్లోరియన్'లో సెలక్షన్ అయింది. అదే మహాప్రసాదంగా భావించి అందులో చేరిపోయాడు. జీవితం అంతా అందులోనే గడిచిపోతుందని అనుకున్నాడు

ఇప్పుడయితే ఈ అవమానాన్ని భరించలేక ఇక్కడ రాజీనామా చేసి, మరోచోట ఉద్యోగం వెతుక్కోవాలని అనిపిస్తోంది. కానీ నిజంగా ఆ పనే చేయగల శక్తి తనకుందా? ఏమో! తనవంటివాడు ఎటు వెళ్ళినా దురదృష్టం వెంబడే ఉంటుంది ఇన్నేళ్ళు సర్వీసు చేసిన ఈ కంపెనీలో తనకీ, తన అనుభవానికీ లేని విలువ మరోచోట దొరుకుతుందనే నమ్మకం ఏమిటి? తన విద్యార్హత ఒట్టి బి.యస్సీనే.

ఎం. ఏ లు, ఎం. కాంలు ఆ పైన మేనేజ్‌మెంటు డిగ్రీలు, టెక్నికల్ డిప్లొమాలు, తీసుకున్న ఎందరో ఉద్యోగాన్వేషణలో ఉన్న ఈ రోజుల్లో, ఒట్టి డిగ్రీ వాళ్ళకి విలువ

...ముంటుంది? తొందరపాటుతో ఇక్కడినించి పరిగెత్తి పోయాక, తన పరిస్థితి నీటిలో నుండి బయటపడ్డ చేపలా అవుతుందేమో అని భయం.

అసలింతకీ ఏటూ నిర్ణయించుకోలేక ఇక్కడికి వచ్చాడు ఎప్పుడో ఒక స్నేహితుడి ద్వారా ఈ స్వామీజీని గురించి విన్నాడు. రెండుసార్లు ఆయన ఉపన్యాసాలు విన్నాడు, మరో మిత్రుడి వెంట. ఆవాళ ఎందుకో ఈ ఆశ్రమానికి రావాలనిపించింది ఆఫీసు నుండి నేరుగా ఇటే వచ్చాడు.

ఆలోచనల్లో పడి ఎప్పుడు ఏడు గంటలు అయిందీ చూసుకోలేదు రాజేంద్ర. చుట్టూ ముసురుకుంటున్న చీకటినీ, ఆవరణలో వెలుగుతున్న దీపాలని చూసి తెలివి తెచ్చుకుని ప్రార్థనా మందిరం వైపు అడుగులు వేశాడు.

అయిదు వందల మంది సుఖంగా ఆసీనులు కాగల ఆ హాలు అప్పటికే సగం పైగా నిండిపోయి వుంది.

రాజేంద్ర వెళ్లి ఒకచోట కూర్చోవటమూ భజన ఆరంభమూ ఒకేసారి జరిగాయి.

"సిద్ధి వినాయక భవభయ హరణ" అని స్వామీజీ శ్రావ్యంగా పాడుతూ వుంటే అందరూ పలుకుతున్నారు. రాజేంద్రకి పాటలేవీ తెలియవు. మౌనంగా స్వామీజీ వైపు చూస్తూ కూర్చుండి పోయాడు.

ఆయన వయస్సు అరవయి పైన ఎంతయినా ఉన్నా ఆశ్చర్యం లేదు. ఆయన పొడవాటి గడ్డం, కనుబొమలు, మెడలదాకా ఉన్న పలుచని జుట్టు, ధరించిన వస్త్రాలు అన్నీ స్వచ్ఛమయిన ధవళ వర్ణంలోనే ఉన్నాయి. కళ్ళు అక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరినీ 'తన వయిపే ఆయన చూస్తున్నారు' అన్న భ్రమను కలిగిస్తుంటాయి.

చిన్న పాటలు అలా రాకయుక్తంగా ఆయన పాడుతూ వుంటే, భక్తిపారవశ్యంతో అంతా పలుకుతున్నారు. తనకి తెలీకుండానే ఆ ప్రవాహంలో తన స్వరమూ కలిసిపోయింది అని గంట తర్వాత భజన ముగిసినప్పుడుగానీ, రాజేంద్రకి తెలిసిరాలేదు.


ఒక్కొక్కరేలేచి స్వామీజీపాదాలకి నమస్కరించుకుని బయటికి వెడుతున్నారు. హాలు అంతా ఖాళీ అయింది. రాజేంద్ర, మరో ఇద్దరు మిగిలారు. ఆ ఇద్దరూ అక్కడే స్వామీజీ దగ్గరికి వెళ్ళి అయిదు నిమిషాల సేపు ఏదో మాట్లాడి వెళ్ళిపోయారు. రాజేంద్ర ఒక్కడే మిగిలాడు ఆఖరుకి. తన వెంటరమ్మని సైగచేసి పక్కనున్న మరో చిన్న గదిలోకి నడిచారు స్వామీజీ.

రాజేంద్ర మనసంతా ఉద్వేగంతో నిండి ఉంది. ఏంచెప్పాలి, ఎలా చెప్పాలి? అన్న సందేహమే కలగలేదు

స్వామీజీ చూపించిన కుర్చీలో ఎదురుగా కూర్చున్నాడు. పేరూ, ఊరూ చెప్పి పరిచయం చేసుకున్నాడు. "ఏదో, అశాంతితో బాధపడుతున్నట్లున్నావు మీ మనసులో ఏముందో చెప్పు నాయనా" ఆయన అన్నారు చిరునవ్వుతో.

అంతే! అడ్డూ, ఆనకట్టా లేని ప్రవాహంలా తన్నుకొచ్చేసింది రాజేంద్రలో ఆవేశం. తన మనసు, జీవితం అంతా విప్పి ఆయనముందు పరిచాడు. మౌనంగానే అన్నీ ఆలకించారాయన. రాజేంద్ర చెప్పటం ముగించిన తర్వాత ఆయన కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేదు.

"అయితే ఆరంభం నుండే, అంతటా దురదృష్టమే ఎదురయింది అంటావు. అంతే కదూ?" అన్నారు సాలోచనగా.

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!

స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు,__________

విలాసము:__________

__________PIN__________




కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్



శు భ వా ర్త

తల నొప్పి, కడుపు నొప్పి, చర్మ వ్యాధులు, నరాల బలహీనత, శరీర అవయవములు సరియైన సైజులో ఉండకపోవుట, ఫిట్సు, స్త్రీల ముట్టు కుట్టు నొప్పి, సుఖ వ్యాధులు, మూత్ర వ్యాధులు, చక్కెర వ్యాధి, మూలశంక, పిల్లలు లేకపోవుట, దాంపత్య సుఖ లోపం మొదలైన వ్యాధులను మా వైద్యశాల ప్రధాన వైద్యులు, డాక్టర్ ఎన్. ఎస్. రావుగారు నాడీపరీక్షతో వైద్యము చేయుదురు.

పరీక్ష ఫీజు రూ. 15/-. వ్యాధిని బట్టి చికిత్సకు ఛార్జి చేయుదురు. మందులు వారే ఇస్తారు

**N.B.** : పేదల వైద్యము నెలకు రూ. 15/- మాత్రమే.
2 మాసాల మందు ఒకేసారి తీసుకొనవచ్చును.

క్యాంపుల వివరం :— జూన్, ఆగస్టు, అక్టోబరు, డిసెంబరు, ఫిబ్రవరి, ఏప్రిల్.

హైదరాబాద్ : 2, 3 తేదీలు, జయా లాడ్జి, కోటి కూరగాయాల మార్కెట్ ఎదురుగా. మహబూబ్‌నగర్ : 4వ తేదీ, గణేష్ మహల్. కర్నూలు : 5వ తేదీ, ఉడిపిహోటల్ (పెద్ద మార్కెట్ వద్ద). గుంతకల్ : 6వ తేదీ, శ్రీలాడ్జి. కడప : 7వ తేదీ, ద్వారకా లాడ్జి. చిత్తూరు : 8వ తేదీ, ఎం. ఎస్. ఆర్. లాడ్జి. తిరుపతి : 9వ తేదీ, భీమాస్ డీలక్స్ లాడ్జి. మద్రాసు : 10, 11 తేదీలు, బావ లాడ్జి, 1114, పూనమల్లి హైరోడ్, పెరియమేట్, మద్రాస్—3. నెల్లూరు : 12వ తేదీ, రామవిహార్. ఒంగోలు : 13వ తేదీ, అశోక్ హోటల్. గుంటూరు : 14వ తేదీ, ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్. ఏలూరు: 15వ తేదీ, వసంత మహల్‌లాడ్జి. రాజమండ్రి : 16, 17 తేదీలు, శాంతి నివాస్. కాకినాడ : 18వ తేదీ, ద్వారకా లాడ్జి. అనకాపల్లి : 19వ తేదీ, శ్రీనివాస లాడ్జి. వైజాగ్ : 20, 21 తేదీలు, బృందావన్ లాడ్జి, డాబా గార్డెన్స్. శ్రీకాకుళం : 22వ తేదీ, ఉడిపి లాడ్జి (పాత బస్ స్టాండ్ ఎదురుగా). విజయనగరం : 23వ తేదీ, జ్యోతివిహార్ లాడ్జి. విజయవాడ : 24వ తేదీ, మాడరన్ కేఫ్, గాంధినగర్. ఖమ్మం : 25వ తేదీ, మయూర్ కేఫ్, (శేష్‌మహల్ లాడ్జి). వరంగల్ : 26వ తేదీ, హోటల్ నటరాజ్. సికింద్రాబాద్ : 27, 28 తేదీలు, పద్మజాలాడ్జి (రైల్వేస్టేషన్ ఎదురుగా)

సంప్రదించు కాలము : ఉ. 7 గంటల నుండి సా. 4 గంటల వరకు

ఎన్. ఎస్. రావూస్ క్లినిక్,

ప్లాట్ నెం. 471, జూబిలిహిల్సు, హైదరాబాద్—500 034.

SWASTIK


# ఎందుకీ పలాయనం

రాజేంద్ర ఏం మాట్లాడకుండా తల పంచుకున్నాడు.

"ఒక కాగితం ఇవ్వు" అని అవతలి గదిలో ఉన్న ఒక శిష్యుణ్ణి అడిగి తీసుకున్నారు. దాని మీద ఏమిటో వ్రాసారు.

"ఈ కాయితంలో కొన్ని వివరాలు ఉన్నాయి. ఒక్కొక్కటే చదివి బాగా ఆలోచించి, నీవు అసంతృప్తి పొందిన విషయాలకి మాత్రం ఏవయినా గుర్తు పెట్టు. దాన్ని నాకు చూపించ నక్కరలేదు నీవు గుర్తు పెట్టిన వివరాల సంఖ్య నాకు చెబితే చాలు" అని చెప్పి కళ్ళు మూసుకుని, జపమాల చేత పట్టుకుని కూర్చున్నారు.

రాజేంద్రకిదంతా వింతగా ఉంది. 'ఏమిటీ యన తనకు సాంత్వనగా నాలుగు మాటలు చెప్పటం పోయి ఇలా పరీక్ష పెడుతున్నట్లు ప్రశ్న పత్రాన్ని అందించారు' అనిపించింది.

అయినా సరే చూద్దాం అని నిరుత్సాహంగానే అందులో ఉన్న వివరాలు చదువుకున్నాడు అక్కడ ఇలా వ్రాసి ఉంది.

1. నీ జీవిత భాగస్వామిని
2. సంతానం
3. స్నేహితులు
4. ఉన్న ఊరు
5. ఆర్థిక స్థితి
6. నీ మతం
7. నీ దేశం

ఒకటికి రెండుసార్లు అన్నీ చదువుకుని ఆలోచనలో పడిపోయాడు

తన భార్య కస్తూరి వల్ల ఏనాడూ ఏ విధమైన అసంతృప్తినీ పొందిన గుర్తు లేదు. చాలా నెమ్మదస్తురాలు మంచి మనసున్నది, పెళ్ళి అయిన నాటి నుండీ, ఈనాటి దాకా ఒకే రకంగా తన మనసుని అర్థం చేసుకుని తన సుఖసంతోషాలకోసమే అన్నట్లుగా నడుచుకుంది. ఆమెలేని జీవితం తన ఊహకి అందదు. ఎన్ని జన్మలకయినా, ఆమే తన భార్య కావాలని కోరుకుంటాడు, తనకు నిజంగా అలా కోరుకునే అవకాశమే వస్తే.

తన సంతానం—మూర్త్యం, సుధ. ఇద్దరూ ఆణిముత్యాలు. తను వాళ్ళకి ఎప్పుడూ క్రమశిక్షణ అంటూ ఏమీ పెట్టలేదు. అలాగని వాళ్ళు తమ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగ పరుచుకున్నదీ లేదు.

ఈ కాలేజీలో చేరినా సూర్యం, ఇంకా హైస్కూలు చదువుల్లో వున్న మధు ఇద్దరూ శ్రద్ధగా చదువుకుంటూ బుద్ధిగా వుంటారు అమ్మా, నాన్నా అంటే అభిమానమూ ఉంది గౌరవమూ వుంది. ఇలాంటి పిల్లలను కన్న తాము అదృష్టవంతులు అని తన మిత్రులు, పరిచయస్తులు ఎందరో అంటారు

తనకి స్నేహితులకి లోటు లేదు ఆఫీసులో అయినా, బయట అయినా, అందరితో కలుపుగోలుగా ఉండటం తనకు అలవాటు మామూలు ముఖపరిచయం ఉన్న వాళ్ళే కాకుండా, తనకోసం అవసరం అంటూ రావాలేగానీ, ఎంత సహాయాన్ని అయినా అందించగల మిత్రులకి కొదువ లేదు.

ఉన్న ఊరు హైదరాబాదు పుట్టి బుద్ధెరిగినప్పటినించీ తనజీవితమంతా ఇక్కడే గడిచింది ఊరు కాకుండా మరో చోట జీవితం బాగుంటుందేమో అని తను ఒక్క సారయినా అనుకున్న గుర్తు లేదు. రోడ్లు, బజారు! పబ్లిక్ గార్డెన్స్, హుసేన్ సాగర్, బిర్లా మందిరం వంటి ఈ ఊరి పరిసరాలకి తను ఎంతగా అలవాటు పడ్డాడంటే, ఉద్యోగపు పనిమీద మరో ఊరు వెళ్ళాల్సి వచ్చినా, నాలుగు రోజులకే ఎప్పుడు హైదరాబాదు చేరతానా? అని మనసు లాగుతుంది.

తన సంపాదనకి, ఖర్చులకీ పొంతనకుదరక పోవటం, అప్పు చేయటం అన్న అలవాటు తన కెప్పుడూ లేదు. పెళ్ళవగానే తన బాధ్యత కొంత పెరిగినా, కస్తూరి ఉద్యోగస్తురాలు అవటం వల్ల, అదేమంత భారంగా తోచలేదు సంపాదన హద్దులను మించే గొంతెమ్మ కోర్కెలు కోరుకునే తత్వమూ కాదు, తమిద్దరిదీ

మతం - దేశం ఇవి రెండూ తనకి పుట్టుకతో సంక్రమించాయి. ఈ రెండింటినీ ఎన్నుకుని మరీ పుట్టడం అన్నది ఏ మనిషికి సాధ్యం అయ్యేపని కాదేమో!

మతం పట్టింపు తన కెప్పుడూ లేదు. మనిషి అయిన వాడికి ఏదో ఒక మతం ఉండటం, మానసికంగా ఆరోగ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందని అనుకుంటాడు


## నెలకు రు. 1000 సంపాదించండి

ఎలెక్ట్రిక్ గైడు రు. 10, ఫొటోగ్రఫీ టీచర్ రు. 10, 100 బొమ్మలతో సెక్సు జీవితము రు. 10, 88 బొమ్మలతో కోక్ శాస్త్రము రు. 15, ట్రాన్సిస్టర్ రేడియో గైడు రు. 10, రేడియో గైడు రు. 10, టైలరింగు & కట్టింగు గైడు రు. 10, డ్రాయింగ్ & పెయింటింగు రు. 10, 300 కాటేజి ఇండస్ట్రీస్ గైడు రు. 20, 350 ఎంబ్రాయిడరీ డిజైను రు. 8, ప్రతిఒక్కటి పోస్టేజి రు. 1-50 అదనము.

**ILFA BOOK DEPOT (A8)**
Rafatganj, ALIGARH.



# బాలల భవిష్యత్తుకు బంగారు బాట

ఎక్కువగా మనము Light వేసిన సందర్భములలో ప్రాతఃకాల సమయమందు అరచేయిని చూడటము, ముద్దు పెట్టడము చేస్తూ ఉంటాము ఎందువలన?

కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతి, కరమూలేతు గోవిందః ప్రభాతే కర దర్శనం.

తా : వ్రేళ్ళ కొనలయందు సంపదలకు నిలయమైన లక్ష్మీ, చేతి మధ్య భాగమందు విద్యలకు నిలయమైన సరస్వతి, చేతిమూల భాగమున సర్వ రక్షకుడగు గోవిందుడు ఉన్నారని భావించి ఉదయముననే అరచేతిని దర్శించెదము. పంచ భూతముల సహాయముతో పండిన ఆహారమును మనము భుజించే ముందు, పంచభూతములకు అధిపతి అయిన భగవంతునికి నివేదన చేసిన ఆ ఆహారము పదార్థ శుద్ధి అయి సంపూర్ణముగా జీర్ణమగును.

హరిర్దాతా హరిర్భోక్తా హరిఃఅన్నం ప్రజాపతిః హరిర్వి ప్రశ్శ రీరస్తు భుంక్తే భోజయతే హరిః

తా: ఓ హరీ నీవే అన్న స్వరూపుడవు. నీవే రః అన్నము నిచ్చువాడవు. భుజించువాడవు నీవే. అందువలన నేను స్వీకరింపబోవునంతయు నీకు సమర్పించుచున్నాను.

మన పంచ కర్మేంద్రియముల ద్వారా, పంచ జ్ఞానేంద్రియముల ద్వారా, మనస్సుతోటి ఆ దినము చేసిన అపరాధములను మన్నించమని భగవంతుని ప్రార్థిస్తూ ప్రతి రాత్రి విశ్రమించుటకు ముందు చేసే ప్రార్థన.

కరచరణ కృతంవాకాయజం కర్మజం వా—శ్రవణ నయనజం వా మానసం వా అపరాధం
విహిత మవిహితం వా సర్వమేతత్ క్షమస్వ జయ జయ కరుణాబ్ధే ! శ్రీ మహాదేవ శంభో.

పైన ఉదహరించిన శ్లోకములు "భగవాన్ శ్రీ సత్యసాయిబాబా"వారి "బాల వికాశ్"లోని కొన్ని మచ్చుతునకలు.

ఓంకారంచ పరబ్రహ్మ యావదోంకార సంభవః అకారోకార మాకార ఏతే సంగీత సంభవాః

తా : ఓంకారము పరబ్రహ్మ స్వరూపము. ఆ ఓం కారమునందే యావత్తు జగము పుట్టెను. అందులో "అ"కార "ఉ"కార "మ"కారములనే మూడక్షరముల వలన సంగీతము పుట్టెను.

స — రి — గ — మ — ప — ద — ని — స   స — ని — ద — ప — మ — గ — రి — స

భారతీయ సంగీతము గవర్నమెంటు టెక్నికల్ పరీక్ష లోయరు గ్రేడు Sylabus ను I Class నుండి V Class వరకు తర్ఫీదు ఇవ్వటము జరుగుచున్నది.

"భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి" "కొవ్వలి" వారిచే నడుపబడుచున్న "బాబాస్ కాన్వెంటు"లో "బాల వికాస్" మరియు "సంగీతము" Compalsary Subjects గా బోధింపబడుచున్నవి.

నర్సరీ నుండి 7th Class వరకు హాస్టలు వసతి కలదు. ★ పునః ప్రారంభము తేది : **9-6-82.**

**BABA'S CONVENT,** Correspondent : **G Ramakrishna**, M.Com; Bed.,
KOVVALI - 534 442, W.G. Dt, A.P.


VANI/ELR




మీరు నిత్యంప్రేమించే సువాసన

లావణ్యా

బ్యూటీ టాల్కమ్ పౌడర్

SUVARNA

HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

బైద్యనాథ్ వారి సమర్పణ

బైద్యనాథ్




మాదీఫల రసాయనము

సదుపాయకరమైన 60 మి. లీ. మరియు 200 మి. లీ. ప్యాకింగులలో అన్ని మందుల దుకాణములలో లభించును.

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ ప్రపంచమునందలి అతి పెద్ద ఆయుర్వేద ఔషధ నిర్మాణ సంస్థ నేడు ప్రజాసేవలో "బైద్యనాథ్ మాదీఫల రసాయనము"ను ప్రవేశ పెట్టుచున్నారు. అజీర్ణము, అగ్నిమాంద్యముల యందు మరియు పైత్యవికారము, వాంతులయందు అత్యుత్తమముగా పనిచేసి జీర్ణశక్తిని పెంపొందించుటలో మేటి అయిన రుచికరమైన ఔషధము.

విక్రయకేంద్రము 21-7-802, హైకోర్టుఎదురుగా హైదరాబాద్-2
ఫోన్ నెం : 47068

శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్

బైద్యనాథ్ ప్రాచీన ఆయుర్వేద గ్రంథములననుసరించి 700 రకముల ఆయుర్వేద ఔషధములు కలకత్తా, పాట్నా, ఝాన్సీ, అలహాబాద్ మరియు నాగపూరులలోని 5 కర్మాగార ములలో అత్యంత అధునాతన పద్ధతిలో తయారుచేయబడు చున్నవి.

బైద్యనాథ్ ఔషధాలు 800 విక్రయశాలలు మరియు 60,000 ఏజన్సీలు మరియు ఔషధ విక్రేతలద్వారా భారతదేశమంతటా లభించుచున్నవి.

INTERMARK/ MPR 18T


## ఎందుకీ పలాయనం

తను ఇతర దేశాల జీవన విధానాలు, ఇతర మతాల తీరు తెన్నులూ ఇన్నేళ్ళ జీవితంలో చాలా తెలుసుకున్నాడు. స్కూలు రోజుల మంచీ, తరతరాల భారతీయ చరిత్రని చదువుకున్న అతను తన దేశంలోనే పుట్టటం తన అదృష్టంగా భావిస్తాడు. ఇక్కడి ఆచారాలు, సంప్రదాయాలు, మనుషుల మధ్య సంబంధ బాంధవ్యాలు, మమతాను రాగాలు ఇవే తనకు నచ్చుతాయి.

స్వామీజీ కళ్ళు తెరిచారు. "అయిందా?" అన్నారు గడ్డం సవరించుకుంటూ.

ఏదీ నిశ్చయించుకోని వాడిలా అయోమయంగా చూశాడు రాజేంద్ర. "ఎన్నింటికి గుర్తులు పెట్టావు?"

"ఊహూ"

"ఓహో, అయితే, నీకు అసంతృప్తి కలిగించిన విషయం ఏదీ అందులో లేదన్న మాటేనా?"

"... ... ... ... ... ... ..."

"చూశావా? దురదృష్ట జాతకుణ్ణి అన్నావు అంతా ఎదురుదెబ్బలే తిన్నాను అన్నావు. కానీ నీ మనసుకు సంతృప్తిని, సంతోషాన్ని కలిగించే వరాలు, దైవం నీకు ఎన్ని యిచ్చినదీ అర్థం అయిందా? ఇన్ని వున్న నీవు దురదృష్టవంతుడివి ఎలాఅయ్యావయ్యా" అన్నారు తమాషాగా కళ్ళు ఆర్పి నవ్వుతూ.

స్వామీజీ ఏదో మాజిక్ చేస్తున్నట్లుగా ఉంది రాజేంద్రకి. ఆయన మాటలు అర్థం అయీ కానట్లుగా ఉన్నాయి. కానీ తనలో అంతవాకా ఉన్న నిరుత్సాహం అంతాపోయి కొత్త శక్తి వచ్చినట్లుగా ఉంది.

"సమస్యల్ని భూతద్దంలో చూసి బెదిరిపోవటం తెలివితక్కువ కదూ? వెళ్ళిరా నాయనా. ఇంట్లో నీకోసం ఎదురుచూస్తూ ఉంటారేమో" అని లేచి నిలుచున్నారు స్వామీజీ.

మరో ఆలోచన లేకుండా వంగి ఆయన పాదాలని కళ్ళకి అద్దుకున్నాడు రాజేంద్ర.

ఆశ్రమం గేటు దాటి బయట అడుగు పెట్టిన అతనికి తను వెళ్ళవలసిన దారి సుగమంగా కన్పించింది.